క్లుప్తంగా

ఉరియమారో పెన్ పండుగ



మామిళ్లవాయిలో కుర్సంవారి ఇలవేల్పు వేడుకల్లో ఆదివాసీ జేఏసీ నాయకులు

అశ్వాపురం: మండల పరిధిలోని మామిళ్ల వాయి గ్రామంలో కుర్సం వారి ఇలవేల్పు ఉరియమారో పెన్ పండుగ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. గత మూడు రోజుల నుంచి జరుగుతున్న వేడుకల్లో కుర్సం వారి ఇంటి పేరు గల వారందరూ గ్రామంతో పాటు పొరుగు రాష్ట్రాల వారు కూడా ఇలవేల్పు పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు, ఉపాధ్య క్షుడు తోకల చంద్రశేఖర్, సభ్యులు కుంజా రామారావు, సోడే రమేష్, తెల్లం శ్రీను, ఇర్పా వెంకటేశ్వర్లు, చాప ముత్తయ్య పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం



ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు

దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూ డెం, లక్ష్మీనగరం గ్రామాల్లో మహబూబాబాద్ పార్లమెంట్‌లో బీజేపీ గెలుపు కోసం పార్టీ శ్రేణు లు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో రాష్ట్ర యువా మోర్చా నాయకు లు మదన నాయక్, జిల్లాసీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, జెట్టి వెంకట రాజు, మండల నాయకులు అపక శ్రీనివాస్, కాకా రాంబాబు, చలపతి, లంక ప్రసాద్, కామ రాజు,నాగరాజు, శివాజీ, ఏడుకొండలు, నరేష్, సమ్మయ్య, రాంబాబు పాల్గొన్నారు.

నిత్యావసరాల వితరణ

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెం దిన ఓ మహిళకు మాల మహానాడు అధ్యక్షుడు అల్లాడి పాల్‌రాజ్ నిత్యవసర వస్తువులను ఆదివారం అందజేశారు. స్థానిక కొత్త మార్కెట్ ఏరియాకు చెందిన కొప్పుల తిరుపతమ్మకు రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపో యాయి. దీంతో కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతుండడంతో బియ్యంలో పాటు నిత్యవ సర వస్తువులను అందించారు. రవి, హరీష్, శ్రీనివాసరావు, నాగరాజు, రాణి, శ్యామ్‌సుంద ర్, రామకృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

గోండ్వానా దండకారణ్య పార్టీని గెలిపించండి

మణుగూరురూరల్: త్వరలో జరగబోయే పార్ల మెంట్ ఎన్నికల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గోండ్వానా దండకారణ్య పార్టీని గెలిపిం చాలని ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సోడె వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండలంలోని విప్పలసింగారం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వ హించి ఎన్నికల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీల మనుగడ, ఏజెన్సీ ప్రాంతాల పరిర క్షణ గొండ్వానా దండకారణ్య పార్టీతోనే సాధ్య మన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తూర ఊదు తున్న మనిషి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గొండ్వా నా దండకారణ్య పార్టీ నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

దుమ్ముగూడెం: మండలంలోని కె.దుమ్ముగూ డెం గ్రామంలో వైభవంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ పత్రిష్ఠ, బొడ్రాయి ప్రతిష్ఠాపన చేపట్టారు. అహోబిలం మఠం ప్రధానఅర్చకు లు నృసింహం సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ చేపట్టారు. గ్రామంలో గత రెం డు రోజులుగా హోమాలు, ప్రత్యేక పూజలను చేపట్టి ఆదివారం అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తు లు బత్తుల శోభన్ బాబు, బండారు వెంకటేశ్వ రావు, బత్తుల గాంధీ, బత్తుల వెంకటేష్, పల్లపు అప్పారావు, బత్తుల నాగరాజు, బత్తుల సాయిబాబు, బత్తుల ఏడుకొండలు, దాట్ల వినోద్,బండారు మురళి, బత్తుల అర్జున్ గుబ్బల సుబ్రమహ్మణ్యం, శ్రీను పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

అన్నపురెడ్డిపల్లి: మండలంలో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి రామసహాయం రాఘురాం రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రచారానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్ర మార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పార్టీ నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఇష్టారాజ్యంగా ఇటుక బట్టీలు

- అరకొర అనుమతులతోనే నిర్వహణ
- వాల్టా చట్టానికి తూట్లు
- దొడ్డిదారిన ముడిసరుకు సేకరణ



చర్ల మండలంలో కొనసాగుతున్న ఇటుక బట్టీ

చర్ల: మండలంలో ఇటుక బట్టీల జోరుగా కొనసాగు తున్నాయి. ఇటుక బట్టీల ఏర్పాటు కోసం నిర్వాహ కులు పలు శాఖల నుంచి అనుమతులు తీసు కోవాల్సి ఉండగా అరకొర అనుమతులతోనే వారి కార్యాకలాపాలను కొనసాగిస్తున్నారు. అయినప్ప టికీ ఆయా శాఖల అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.

గ్రామాలే అడ్డా..

చర్ల మండలంలోని దండుపేట, చినమిడిసిలేరు, దోశిళ్లపల్లి గ్రామాల శివారు ప్రాంతాలలో వ్యాపారు లు గత ఆరేడేళ్లుగా ఇటుక బట్టీలను ఏర్పాటు చేసి ఇటుకలు కాలుస్తున్నారు. ఇక్కడ కాల్చే ఇటుకకు మంచి డిమాండ్ ఉండడంతో చర్ల మండలంతో పాటు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల నుంచి వచ్చి ఇక్కడ ఇటుకను కొనుగోలు చేసి తీసుకెళ్తుంటారు. అయితే ఇటుక బట్టీల నిర్వా హకులు పలు శాఖల నుంచి అనుమతులు తీసు కున్న తరువాతనే ఇటుక బట్టీలను ఏర్పాటు చేయా ల్సి ఉంది. అయినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ వారి అక్కమ వ్యాపారాన్ని కొనసా గిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది.

అనుమతులు ఇలా పొందాలి..

గ్రామాల్లో ఇటుక బట్టీలను ఏర్పాటు చేయాలంటే మొత్తం ఎనిమిది శాఖ నుంచి అనుమతులు తీసు కోవాల్సి ఉంటుంది. మొదటిగా గ్రామపంచాయతీ అనుమతిని తీసుకుని అటు తరువాత రెవెన్యూ, నీటి పారుదలశాఖ, గనులు భూగర్భ శాఖ, విద్యుత్ శాఖ, కార్మికశాఖపరిశ్రమల శాఖల నుంచి అనుమ తులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇటుక బట్టీలలో ఇక వేళ బొగ్గు వాడాల్సి వస్తే జిల్లా పరిశ్రమల శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. వాల్టా చట్టం ప్రకారం రెవెన్యూ శాఖ నుంచి, అక్రమ విద్యుత్ వాడకం నిరోధానికి విద్యుత్ శాఖ నుంచి చెరువు లు, కుంటల నుంచి మట్టిని తవ్వేందుకు ఇరిగే షన్ శాఖ నుంచి అనుమతి అవసరం ఉంటుంది. అలా అన్నీ శాఖల నుంచి అనుమతులు తీసుకున్న తరువాతనే ఇటుక బట్టీలను నిర్వాహించాల్సి ఉంటుంది. కానీ మండలంలో కొనసాగుతున్న ఇటుక బట్టీలో ఏయే బట్టీకి ఎన్ని అనుమతులు ఉన్నాయో అధికారులకే తెలియాల్సి ఉంది.

చెరువు మట్టి తరలింపు

ఇటుక బట్టీల నిర్వాహకులు మండలంలోని పలు గ్రామాలలో ఉన్న చెరువులు, కుంట నుంచి డిశం బర్ నుంచి జనవరి వరకు అక్రమంగా మట్టిని తర లిస్తున్నారు. ఆపై వారు ఏర్పాటు చేసే ఇటుక బట్టీల ప్రదేశాల్లో నిల్వ చేసుకుంటున్నారు. అటు తరువాత జనవరి, ఫిబ్రవరి నెలల నుంచి ఇటుక బట్టీలను ప్రారంభిస్తున్నారు.

సులువుగా కలపను తరలిస్తూ..

ఇటుక బట్టీలను కాల్చేందుకు నిర్వాహకులు కల పను సులువుగా సమకూర్చుకుంటున్నారు. ఆర్అం డ్‌బీ ప్రధాన రహదార్ల పక్కన ఉండే చింత చెట్లకు మొదళ్లలో రాత్రి వేళల్లో నరికి పెద్ద ఎత్తున రంధ్రా లను ఏర్పాటు చేసి వాటికి నిప్పు పెడతారు. రెండు మూడు రోజుల తరువాత ఆ చెట్టు మొదలు మొత్తం కాలిపోయి పడిపోయేందుకు సిద్ధమవుతుం ది. ఆ సందర్భంలో ఆర్అండ్‌బీ శాఖా అధికారు లను సంప్రదించి ఫలానా ప్రాంతంలో చెట్లు మొదళ్లు కాలి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటిని వెంటనే తొలగించకపోతే అవి కూలి ప్రమా దాలు జరుగుతాయంటూ బొంకుతారు. ఆ తరు వాత వాటిని తక్కువ ధరకు ఆర్అండ్‌బీ శాఖ నుం చి కొనుగోలు చేసి బట్టీలలో కాల్చేందుకు తర లిస్తారు. వీటితో పాటు అటవీ ప్రాంతం నుంచి కూడా అటవీశాఖ సిబ్బందితో చేతులు కలిపి ఇటుక బట్టీలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు సైతం ఉన్నాయి. ఇలా తక్కువ ఖర్చుతో ఇటుక బట్టీలలో కాల్చేందుకు కలపను ఇటుక బట్టీల నిర్వాహకులు కలపను సమకూర్చుకుంటున్నారు.

వ్యవసాయ మోటార్ల వినియోగం..

ముడిసరుకులో భాగమైన నీటిని కూడా దొడ్డిదారినే కొందరు నిర్వాహకులు సమకూర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. చర్ల మండలంలోని కొన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు వ్యవసాయ మోటార్ల ద్వారా నీటిని తోడుతున్నట్లు సమాచారం . రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తుంటే దానికి ఇటుక బట్టీల నిర్వాహకులు దొడ్డిదారిన దోచుకుంటున్నరన్న విమర్శలున్నాయి.

అనుమతులు తప్పని సరి




ఇటుక బట్టీలను ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీసు కోవడం తప్పని సరి. అనుమ తులు లేకుండా ఇటుక బట్టీ లను నిర్వహించే వారిపై చర్య లు తీసుకుంటాం. మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఇటుక బట్టీలను పరిశీలించి వారి అనుమతి పత్రాలను తనిఖీ చేస్తాం. అనుమతులు లేవని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

– శ్రీనివాస్, తహసీల్దార్, చర్ల

కాంట్రాక్ట్ కార్మికులపై శీతకన్ను

- వారికి వైద్యసేవలు అందించొద్దంటూ నోటీస్
- పాటించని అధికారులపై చర్యలంటూ హుకూం
- కాంట్రాక్టర్లతో కార్మికులకు బెదిరింపులు
- బీటీపీఎస్ యాజమాన్యం తీరిదీ..



కాంట్రాక్ట్ ఉద్యోగులకు వైద్య సేవలు అందించబడవు.. అంటూ అంటించిన నోటీస్

మణుగూరురూరల్: మండల పరిధిలోని చిక్కుడు గుంటలో నిర్మితమైన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) యాజమాన్యానికి కాంట్రాక్ట్ కార్మికుల ఆరోగ్యం పట్టడం లేదు. ఎండనకా, వాననకా కష్ట పడి పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి అగ మ్యగోచరంగా తయారవుతోంది. బీటీపీఎస్ విద్యుత్ ఉత్పత్తిలో పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు కూడా పరోక్ష పాత్ర వహిస్తు న్నారు. అటువంటి కార్మికులను పట్టించుకునే నాథుడే లేడని పలువురు వాపోతున్నారు. వీరికి సరైన జీతాలు, ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యాలు లేవు. కనీస వేతన చట్టం వీరికి అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో వీరికి అనారోగ్య సమస్య కానీ, ప్రమాదం కానీ జరిగితే కనీసం ప్రథమ చికిత్స చేయడం కూడా తప్పుకు పట్టదని బీటీపీఎస్ యాజమాన్యం చేతులు దులుపుకుంటోంది. సం బంధిత అధికారులు కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం చేయొద్దని, వైద్యం చేస్తే ఉద్యోగం నుంచి తొలగించడం వంటి కఠిన చర్యలు తీసుకుం టామని ఓ లేఖలో హుకూం జారీ చేసింది. దానిని నోటీస్‌గా బోర్డ్‌పై అంటించింది. ఈ చర్యలపై యాజమాన్యం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తు న్నాయి. కాగా ఆ నోటీసులు అందుకున్న సిబ్బం దిలో కూడా కాంట్రాక్ట్ వారు ఉండడం గమనార్హం. కార్మిక సమస్యలపై ఎవరైనా ప్రశ్నిస్తే వారిని కాం ట్రాక్టర్లతో బెదిరింపులకు పాల్పడడం, ఉద్యోగాల నుంచి తొలగించడం వంటి చర్యలకు పాల్పడుతు న్నట్లు సమాచారం. కాంట్రాక్ట్ కార్మికులకు ప్లాంట్ లో వైద్యసేవలు అందించడంతో పాటు వారిని బెదిరింపులకు, భయాందోళనలకు గురి చేస్తున్న అధికారులపై బీటీపీఎస్, జెన్‌కో ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని పలు కాంట్రాక్ట్ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి



వర్క్‌షాపులో అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త డాక్టర్ నాగాంజలి

అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ రంగంలో ఆధు నిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొం దించుకుని, దేశ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఓ మ్యాగ్జిన్ సంపాదకుడు శ్రీకాంత్ సూచించారు. ఆదివారం మండలంలోని నారాయ ణపురం గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగం గా వ్యవసాయ విద్యార్థులకు పోషకాహారంపై శిక్ష ణ, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ నాగాంజలి మాట్లాడుతూ.. చిన్నారులు, మహిళలు తమ ఆహారంలో తగినంత పిచు పదార్థం, ప్రొటీన్స్, పిండి పదార్థాలతోపాటు మాం సకృతులు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. అనంతరం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. మహిళల్లో రక్త హీనత ప్రధాన సమ స్యగా ఉందని, దీని నివారణకు బలవర్ధకమైన ఆహారాన్ని క్రమంతప్పకుండా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు–వాటి నిర్వహణపై సంపాదకుడు శ్రీకాంత్‌తోపాటు, కళాశాల శాస్త్రవేత్త డాక్టర్ రాం ప్రసాద్ మాట్లాడుతూ.. వ్యవసాయ విద్యార్థులు వ్యవసాయ వ్యాపారవేత్తలుగా ఎదిగి, యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. దీంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతానికి కృషి చేయా లన్నారు. జీవన ఎరువుల తయారీ పరిశ్రమ ఏర్పాటు, నిర్వహణ గురించి శాస్త్రవేత్త డాక్టర్ పి.రె డ్డిప్రియ, డాక్టర్ ఆర్.రమేష్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని కొర్రాజులగుట్ట పాఠ శాలలో 1994–95లో టెన్త్ చదివిన పూర్వ విద్యార్థు లు ఆదివారం ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మే ళన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలిసి చదువుకుని 30 సంవత్సరాలు గడిచిన సందర్భం గా ఒకరినొకరు కలుసుకున్నారు.

అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం గురువులను ఘనంగా సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ మెమోంటోలు, గిఫ్ట్‌లను పంచి సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సి.బాబురావు, ఐ.బాబురావు, కాంతారావు, వాణి దేవి, మేరిశ్రీ, పెద్దకుమారి, షరీఫ్, బండారు భాస్కర్, రెడ్డిమళ్ళ సురేష్, మాధవ్, సుభాస్, వెంక టరెడ్డి, రమేష్, రామారావు, జ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యానికి మేలు



క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట: క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసాన్ని కలిగించడమే గాక ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉండి, మేలు చేస్తాయి అని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఆదివారం మండలం లోని అంకంపాలెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు హాజరైన ఎమ్మెల్యే, క్రీడాకారులను పరిచయం చేసు కుని, వారితో కలసి కాసేపు సరదాగా క్రికెట్ ఆడారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించారు. మ్యాచ్‌లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అంతకుముందుగా పార్కలగండి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి, ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాకా గంగులును పరామర్శించి, అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మైనర్ వివాహంపై విచారణ

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన మైనర్ బాలిక వివాహంపై సీడీపీఓ నవ్యశ్రీ విచారణ చేపట్టారు. లక్ష్మీన గరం గ్రామానికి చెందిన మైనర్ బాలికకు నేల కొండపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తో వివాహం జరిగినట్లు ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టారు. మైనర్ వివాహం చట్టరీత్యా నేరం కాబట్టి పూర్తి స్థాయి లో విచారణ చేప ట్టనున్నారు. సదరు బాలిక ఈ ఏడాది పది పరీక్షలు రాసినట్టు సమాచారం.

బీజేపీ మండల అధ్యక్షుడి రాజీనామా

దుమ్ముగూడెం: బీజేపీ డివిజన్ నాయకుల తీరుతో ఆ పార్టీకి, మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెల్లం శేఖర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. గత 6 ఏళ్లుగా మం డల అధ్యక్షుడిగా పని చేస్తున్న తనను నియో జకవర్గ కన్వీనర్ గొలకంటి త్రినాథరావు, నిడ దవోలు నాగబాబు, పసుమర్తి సతీష్‌లు ఈ పార్లమెంట్ ఎన్నిలకు సంబంధించి పట్టించు కోకుండా వ్యవహరిస్తున్నారన్నారు. విషయా న్ని జిల్లా నాయకులకు చెప్పినప్పటికీ పట్టించు కోకపోవడంతో మండల అధ్యక్ష పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు, తనతో పాటు మండల కమిటీ సభ్యులు కుర్సం వసంతరావు, కొర్సా రమేష్, నాగరాజు, చిన్నయ్య, కామయ్య, రాఘ వయ్య, అర్జున్, బూత్ కమిటీల అధ్యక్షులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

నర్సింగ్ వృత్తిని బాధ్యతతో నిర్వర్తించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కాంతారావు

భద్రాచలంటౌన్: నర్సింగ్ విద్యను అభ్యసించిన విద్యార్థులు రోగులకు సేవలు చేస్తూ బాధ్యతతో విధులు నిర్వహించాలని మారుతీ నర్సింగ్ కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు అన్నారు. స్థానిక కళాశాలలో క్యాంపస్ సెలెక్షన్‌లో ఉద్యో గాలు పొందిన నర్సింగ్ విద్యార్థులతో ఆదివారం నిర్వహించిన సమావేశాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేట్, విదేశాలలో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన 40 మంది విద్యార్థు లకు హైదరాబాద్‌లోని ఒమేగా హాస్పిటల్‌లో ఉద్యో గాలు లభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో నైపుణ్యం సాధించ డంతో భవిష్యత్‌లో ఉద్యోగ అవకాశాలు మేరుగుప డుతాయని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైద్యులు కోటిరెడ్డి, రామకృష్ణ, సుబ్బరాజు, రాజశే ఖర్, మోహన్‌రావు, సుదర్శన్‌రావు, జయభారతి, రామారావు, సీతారామరాజు, రాజారెడ్డి, రమేష్ కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

చర్ల: మండలంలో ఆదివారం పోలీసులు ముమ్మ రంగా తనిఖీలు నిర్వహించారు. వారపు సంతకు సరిహద్దు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా, బీజాపూర్ జిల్లాల్లోని అటవీ ప్రాంతాలకు చెందిన ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలిరానుండగా.. వారి మాటున మావోయిస్టులు, మిలిటెంట్లు, మిలీషియా సభ్యులు, కొరియర్లు, సానుభూతిపరు లు రావచ్చునన్న అనుమానంతో పోలీసులు ఈ తనిఖీలు నిర్వహించారు. చర్లకు వచ్చే ప్రధాన రహ దారులైన లక్ష్మీకాలనీ, లెనిన్‌కాలనీ, తాలిపేరు ప్రాజెక్టు రోడ్, కలివేరు క్రాస్‌రోడ్, ఆర్ కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో మోహరించిన సీఆర్‌పీఎఫ్, స్పెషల్‌పార్టీ, సివిల్ పోలీసులు ఈ తనిఖీలను కొన సాగించారు. సీఐ ఏ రాజువర్మ నేతృత్వంలో ఎస్సై లు టీవీఆర్ సూరి, నర్సిరెడ్డి తనిఖీలను కొనసాగిం చారు. అనుమానితులుగా భావిస్తూ పలువురు ఆదివాసీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. విచారించిన తరువాత విడిచిపెట్టారు.

రోడ్ షోను విజయవంతం చేయాలి



అన్నపురెడ్డిపల్లి: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



కరకగూడెం: సమావేశంలో మాట్లాడుతున్న పగడాల సతీష్ రెడ్డి

అన్నపురెడ్డిపల్లి: ఈనెల 30 వతారీకు కొత్తగూడెం లో జరిగే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని జానకీపురం గ్రామ శివారులో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. లోక్ సభ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావును అధిక మెజార్టీలో గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. స్థానిక నాయకుడైన నామా నాగేశ్వరరావు గెలిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ఎన్నికలలో ప్రజలు నామాకు ఓటు వేయాలని కోరారు. కార్యక్ర మంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చానాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, మండలాధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్, వైస్ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, నాయకులు పెద్ద లక్ష్మణరావు, భారత రాంబాబు, పోట్రు వెంకటేశ్వర్లు, వీరబోయిన వెంకటేశ్వర్లు, చల్లా రమేష్, చల్లా రాంబాబు పాల్గొన్నారు.

కరకగూడెం: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్య ర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఈ నెల 30న సాయంత్రం 5గంటకు కొత్తగూడెంలో నిర్వహించే రోడ్ షోను విజయవం తం చేయాలని పినపాక మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులోని పార్టీ మండల కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ.. రోడ్‌షోకు మండలంలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవి శేఖర్ వర్మ, ఎంపీటీసీలు చింత పంటి సత్యం, జహంగీర్ నాయకులు భవాని శంక ర్, ముక్కు నాసర్ రెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, కంది సుధాకర్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

జన జీవనంపై ఎండల ప్రభావం

- ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలు
- కష్టతరంగా ఎన్నికల ప్రచారం
- ధరలు పెంచుతున్న శీతలపానీయాల విక్రయదారులు



దుమ్ముగూడెం: నిర్మానుష్యంగా మారిన నర్సాపురం సెంటర్..

బూర్గంపాడు/దుమ్ముగూడెం/చర్ల: ప్రజానీకాన్ని ఎండలు అల్లాడిస్తున్నాయి. ఎండల తీవ్రత క్రమేపీ పెరగడంతో జనం తీవ్రతతో అల్లాడుతున్నారు. వృ ద్ధులు, మహిళలు, వ్యవసాయ కూలీలు, వాహనాల లో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇలా అం దరూ.. ఎండ తీవ్రతను ఎదుర్కొంటున్నారు. రోహి ణికి ముందే ఇలా ఉంటే.. రోహిణి కార్తె మొదలైతే ఇంకా పరిస్థితులు ఎలా ఉంటాయో అనే ఆందోళన ప్రజలను వెంటాడుతోంది.

కూలీలకు తప్పని తిప్పలు

ఎండ తీవ్రతతో పంట పొలాల్లో కూలీ పనులు చేస్తున్న మిర్చి కోత కూలీలు, పత్తి తీసే కూలీలు ఎం డ తీవ్రతకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గం టల వరకు ఎంత తీవ్రత ఎక్కువగా ఉండడంతో వ్యవసాయ పనులు చేసే కూలీలు, రైతులు అల్లాడు తున్నారు. పగలంతా ఎండలో వ్యసాయ పనులు చేసి ఇళ్లకు చేరుకుంటున్న వ్యవసాయ కూలీలు నీర శించి పోతున్నారు.

ఎన్నికల ప్రచారంపై ప్రభావం

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంపై ఎండల తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతుండటం అయా రాజకీయ పార్టీల అభ్యర్థులకు ఇబ్బందికరంగా మారింది. ఎన్నికల గడువు సమీపిస్తుండటంతో ఓటర్లను కలిసేందుకు అభ్యర్థులు కష్టపడాల్సి వస్తోంది. ఎండలకు అయా పార్టీల కేడర్, ఓటర్లు బయటకు వచ్చేందుకు భయ పడుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ముగిసింది. రెండ్రోజుల్లో ఉపసంహరణ గడువు కూడా ముగుస్తుంది. అయితే మహ బూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో కాంగ్రెస్ నుంచి పోరిక బలరామ్‌నాయక్, బీజేపీ అభ్యర్థిగా అజ్మీరా సీతారామ్‌నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాలోత్ కవితలు నామినేషన్లు మాత్రమే వేశారు. సమావేశాలు, సమీక్షలే తప్ప ఎన్నికల ప్రచారంలోకి ఇంకా దిగలేదు. కేవలం 20 రోజుల్లో ఎన్నికలు జర గనున్న నేపథ్యంలో కూడా ఎండల తీవ్రతకు అయా రాజకీయ పార్టీలు స్తబ్దుగా ఉన్నాయి. ఓ పక్క ఎం డల తీవ్రత ఎక్కువగా ఉండటం ప్రచారానికి ప్రతిబంధకం కాగా, ఎన్నికల వ్యయం పెరిగిపో తుందనే భయం కూడా అభ్యర్థులను కలవరపరు స్తుంది. చివరి పదిరోజులు గట్టిగా ప్రచారం చేసు కుంటే సరిపోతుందనే ఆలోచనలో అయా పార్టీల అభ్యర్థులున్నట్లుగా తెలుస్తుంది.

కూల్‌డ్రింక్స్ ధరలు పైపైకి..

ఎండ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీళ్లతోపాటు పండ్ల రసాలకు, మజ్జిగ, నిమ్మకాయ నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల డీ హైడ్రేషన్ రాకుండా ఉంటుందని చెబుతున్నారు.

ప్రజలు కూడా ఆ మేరకు జాగ్రత్తలు పాటిస్తు న్నారు. కూల్‌డ్రింక్స్, జ్యూస్ పాయింట్ల వద్ద దుకాణాల వల్ల రద్దీ ఏర్పడుతోంది. అయితే ఇదే అదునుగా దుకాణాదారులు ధరలను అమాంతం పెంచుతున్నారు. అయినప్పటికీ ప్రజలు వాటిని కొనుగోలు చేయక తప్పడం లేదు.